# నన్ను మార్చిన పెళ్ళి

ఘల్లుఘల్లుమనే చిరుమువ్వల సవ్వడితో మైనూరుగిత్తల షవారీబండి పచ్చని పొలాల్ని చీల్చుకుంటూ హుషారుగా పోతూంది రోడ్డునిండా గోతులమూలాన్ని షవారీబండి ఉయ్యాలలా ఊగుతోంది అందంగా కెరటాల్లా సాగిపోతున్న ఆ మిసమిసలాడే మైనూరుగిత్తల్ని ఎంత చూసినా ఇంకా చూడాలనిపిస్తూంది తెల్లవారి అప్పుడే గంటఅయినా హేమంత తుషారం కొద్ది కొద్దిగా ఇంకా రాల్తూనే వుంది. రోడ్డుప్రక్కని డొంకల్లో పూసిన అడివిమల్లెపూలు కమ్మటి వాసనలనీనుతున్నాయి ఆ ప్రకృతిసౌందర్యశోభ నన్ను ఉత్తేక్కిస్తోంది హుషారుగా సిగరెట్టు ఒక్క దమ్ములాగి "పోనియ్యవోయ్ లేటవుతూంది!" అన్నాను బండిలోనే వెంకన్నని అతనికీ హుషారెక్కి ఒక్కసారి గట్టిగా అదిలించాడు దానితో 'మానుకోమాకత్తి' అన్నట్టుగా మైనూరుగిత్తలు నాలుగుకాళ్ళూ ఎత్తి గాలిలోతేలి పోతూన్నట్టు గేలప్ అందుకున్నాయి

బండి ఒక్క ఊపులో రామమూర్తిగారింటిముందు ఆగింది—

"శతంజీవ్ శూ శరా తో శ ఓ" అంటూ పురోహితుల కంఠాల్లోంచి ఆశీర్వచనం పవన ఆరోహణ అవరోహణ పద్ధతుల్లో రాగబద్ధంగా గంభీరంగా వెలువడుతూంది.

వీధి పందిరినిండుగా బంధువులు, మిత్రులు, చాకళ్లు, ఉన్నారు. చెవులు చిల్లులుపడేట్టుగా రామడోలు వాయిద్యం. పందిట్లో ఒకవంక తోడిరాగాన్ని సాధపడుతూన్న సన్నాయి వాయిద్యగాళ్లు

నేను బండిలోంచి దిగబోయేటప్పటికి రామమూర్తిగారి పెద్దకొడుకు (with the best compliments of కొలూకు) ఊః అతివినయం ప్రదర్శిస్తూ నా బండిదగరకి ఎదురువచ్చి 'రండి రండి' అంటూ 'రిసీవ్' చేసుకున్నాడు. నన్ను లోపలకి తీసికెళ్లి ఒకగదిలో నాసామాను సర్దించికాఫీ ఉపాహారాలందించాడు వాటని ఆరగించగా రామమూర్తిగారి పెద్దకొడుకు సుందరం నన్ను తీసికెళ్లి పెళ్ళిపందిట్లో పెద్దలమధ్యగా

## మధుశ్రీ

కూర్చొబెట్టాడు పెళ్ళికొడుకు శేఖరం చిరునవ్వుతోనే పలకరించి సంతోషాన్ని వెలిబుచ్చాడు నా ఆగమనానికి .

తలలు నెరిసిన పెద్దవాళ్లు ఎక్కడెక్కడి సంబంధాలు కుదురుద్దామా అనే చర్చలో దిగారు కుర్రకారు పిల్లలు పెళ్ళికాని ఆడపిల్లలవంక కన్నార్పకుండా చూస్తూ చిరునవ్వులు చిలకరిస్తున్నారు. పెళ్లిపెద్దలు కొందరు తమే మహా-ఈబాధ్యతను నెత్తిమీద మోస్తున్నట్టుగా దారిలో కాళ్లకడ్డుపడుతున్న కుర్రాళ్లని గట్టిగా కేకలువేస్తూను, కనబడ్డవాళ్లమీద చిరాకు ప్రకటిస్తూనూ, మాటిమాటికీ భుజంమీద తువ్వాలు తీసి దులిపి నడుంకి బిగించుకుంటూనూ అటూ ఇటూ తిరుగుతున్నారు. బామ్మలూ, అమ్మమ్మలూ ఆకలికి తాళలేక నీరసంగా పెంకువాల్చుకుని విసురుకుంటూ పడుక్కున్నారు ఓమాత్రం వడివయస్సులో ఉన్న ముత్తయిదువలు పిల్లల్ని తోసుకుని ఎదరికి వచ్చి ఒంగి ఒంగి పెళ్ళికొడుకు ముఖంలోకి విడ్డూరంగా చూసి 'ఎంచక్కా వున్నాడమ్మా' అంటూ బుగ్గలు నొక్కుకుంటున్నారు. పెళ్ళికాని పడుచుపిల్లలు కొన-టీప్‌టాప్‌గా బూట్లు వేసుకుతిరిగే యువకుల ఎదుటే తచ్చాడుతూ ముసి, ముసి నవ్వులు కురిపిస్తూ ఓరచూపులు చూస్తున్నారు.

పెళ్లికొడుకు మహారాజా దర్జాకి కొత్త ఎక్కువ స్థాయిలో దర్జా ప్రకటిస్తూ ఠీవిగా పెళ్ళిపీటలమీద కులుకుతూ కూర్చున్నాడు. పెళ్ళికూతురు బుర్ర భూమిలోకంటావొంచి కూర్చుని ఉన్నప్పటికీ మధ్య మధ్య కనుకొలకుల్లోంచి పెళ్ళికొడుకు ముఖాన్ని పరీక్షగా చూస్తూ 'వీడే నారాజు' అనుకుంటున్నట్లు నవ్వుకుంటూంది!

బెస్టు కాంప్లిమెంట్సు లిస్టులోవున్న కొందరు పన్నీరు వర్షంలాగా జల్లుతున్నారు. మరికొందరు సెంట్లు చొక్కాలకి డాగులు పడేవరకూ పామేస్తున్నారు మరికొందరు వెండి పళ్లెలు చేతపట్టుకుని తాంబూలాలందిస్తున్నారు

సుముహూర్తం వేళయింది

"ఆఁ! బాజాభజంత్రీలు గట్టిగా వాయించండయ్యా!" అంటు పురోహితులు, వచ్చీరాని, మంత్రాలు ఉచ్చరించడం ప్రారంభించారు పురోహితుల గొంతుకలు మంగళవాయిద్యాల ధ్వనులలో లీనంఅయిపోయాయి అసలు వారి నోటివెంట మంత్రాలే వస్తున్నాయో మరోటోవస్తున్నాయో తెలియకుండా మంగళవాయిద్యాలు!

"పెళ్లికి వీళ్లందర్నీ ఎందుకు పిల్చారో తెలుసునా నువ్వు ఈ పిల్లని పెళ్ళాడావనడానికి సాక్ష్యం నువ్వు నీ భార్యతో కష్టసుఖాలను సమంగా పంచుకుంటూ సంసార యాత్ర సాగించాలన్నమాట!" అంటూ పురోహితులలో పెద్ద తాను చదివిన మంత్రానికి అర్థం చెప్పి సభలోకి చూశాడు

వానలాగా కురిశాయి అక్షతలు .

పురోహితుడు మళ్ళీ ప్రారంభించాడు -

"అభ్యాయ్ నాతిచరామి! అను "

"నాతిచరామి "

అందరూ వినేట్లుగా అన్నాడు.

అగ్నిదేవుడు ఆనందంతో ప్రజ్వరిల్లుతున్నాడు

"నువ్వు అగ్నిసాక్షిగా పెళ్లాడావన్నమాట!" పెళ్ళికొడుకు నవ్వేడు

మంగళసూత్రాలు తీసుకువచ్చేరు ఆ మంగళసూత్రాల్ని పెళ్ళయిన పెద్దలు ఒక


## తెల్ల వెంట్రుకలుండవు

(GOVT REGD)

రంగులనుచూచి మోసపోవద్దు అది తాత్కాలికము మా మహావన "మన్‌మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది 60 సం॥ల వయస్సువరకు వెంట్రుకలను నల్లగా వుంచును ఇదిగాక మెదడుకు చల్లదనము నిచ్చును ఉన్మాదము, తలనొప్పి వగైరా జబ్బుల రానీయదు జ్ఞాపకశక్తిని కంటిచూపును వృద్ధిచేయును కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు 5-0-0 3 సీసాలు రు 12-0-0, సగము నెరసివుంటే ఒక సీసా రు 6-0-0 3 సీసాలు రు 15/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు, 7/- లు 3 సీసాలు రు 18/- లు నని చేయలేదని ఋజువుపర్చిన పూర్తి సొమ్ము వాపసు చేయబడును కోరినవారికి హామీ

GENERAL LABORATORIES,
(P W) P.O Rajdhanwar (H Bhag)

సారి తొక్కుతున్నారు. తమలాగే జీవితాన్ని సుఖంగా గడపమని దాని అర్థం.

పెళ్ళికొడుకు మేనత్త వచ్చి పెళ్ళికూతురి ముగలిరేకుల జడ ఎత్తి పట్టుకుంది. పురోహితులు నాగలికొడి పట్టుకుని దానిమీంచి పెళ్ళికూతురి మెడలో సూత్రం కట్టమన్నారు రెండుఎడ్లు నాగలిని ఎలాక్కుపోతాయో అలాగే దంపతులుభయులూ సంసారం అనే నాగలిని సమంగా వహించిలాక్కువెళ్ళాలని అర్థం.

తలంబ్రాల వేళయింది...

ముందర పెళ్లికొడుకు చేతిలో బియ్యం పోసి మంత్రం చదివి పెళ్లికూతురి నెత్తిమీద పొయ్యమన్నారు అలాగే పెళ్లికూతురి చేత పెళ్లికొడుకు నెత్తిమీద పొయ్యమన్నారు ఇలా మూడుసార్లు అయ్యాక పెళ్లికూతురూ పెళ్ళికొడుకూ గబగబా పోసుకోవడం ప్రారంభించారు ఇది పనిగాదని చెప్పి పెళ్లికూతురు పళ్లెంతో సహితం అన్ని బియ్యం ఎత్తేసి పెళ్లికొడుకు నెత్తిమీద పోంచేసి విజయగర్వాన్ని ప్రకటిస్తూ నవ్వింది.

సభలో హర్షధ్వానాలు 'సెబాష్' అన్న ప్రశంసలూ బయలుదేరాయి ముత్తైదువలు—"పంతం నెగ్గించుకున్నావే పిల్లా!" అంటూ గొప్పగా పొజు పెట్టారు పైట నడుంకి బిగించి పెళ్లికాని పెళ్లికూతుళ్లు తమ పెళ్లికూడా ఇలాగే చెయ్యాలనుకుంటు ఆరోజుని తల్చుకుంటూ ఊహతన్మయతలో మునిగిపోతున్నారు

పెళ్లికొడుకు తను ఓడిపోవడం బాగుందనుకున్నాడు. !

ఏదో నాకు తెలియని ఆనందం నాలో పొంగి పొరలుతూంది!

"నాతిచరామి. నాతిచరామి!" అన్న పురోహితుని ముక్కలు మాటిమాటికి నా చెవుల్లో గింగురుమంటున్నాయి—పెళ్లికొడుకు నలుగుర్లోనూ 'శపథం' చేస్తున్నాడన్నమాట పరస్త్రీని కన్నెత్తి చూడనని...

పెళ్లితంతులన్నీ పూర్తికాగా భోజనాలకి లేవమన్నారు ఒక్కొక్కళ్ళే కదలసాగారు. పెళ్లికొడుక్కి అసలుఆకలే లేనట్లుగావుంది! పట్టుతాపితాలు పెట్టెలఅడుగున వున్నవి (కలరావుండల వాసన వేస్తున్నాయి!) తీసి కట్టుకుని వెండి మరచెంబులతో భోజనానికి అందరూ ఒక్కసారి పందిట్లోకి చేరారు. వడ్డనలు గబగబా జరుగుతున్నాయి!

భోజనప్రియులు పొట్టరాసుకుంటూ అప్పటికే వడ్డించబడిన పులిహోరనీ బూర్లెనీ చూసి లొట్టలువేస్తున్నారు వడ్డనలు పూర్తికాగానే అందరూ వచ్చేశారో లేదో చూసుక̌ 'గోవిందా' అంటూ పరిషేచనం

వంటకాల్ని రుచులు చూస్తూ "ఒహో! ఒహ్హొహ్హో! ఏమి వంటండి!! అమృతప్రాయం.. నలభీమపాకం!!!" అని పొగడ్తలు ప్రారంభించారు పెద్దలు కొందరు.

పెళ్లికూతురుకీ పెళ్లికొడుక్కీ మధ్యగా వేశారు. ఒకే కంచం పెట్టారు.

"మీ ఆయనకి కలిపిపెట్టవే పాపం!" అంటూ పకపకా నవ్వుతున్నారు ముత్తైదువులు.

వాళ్ళొక్కళ్ళా సిగ్గుపడుతున్నారు.

"ఎందుక్కలపదూ?" అన్నట్టుగా ఇప్పటినుండీ అధికారం ప్రకటిస్తున్నాడు పెళ్ళికొడుకు

నాకు నవ్వాగలేదు.

"వాళ్లిద్దరి మధ్యా ఎంగిలి అనే భావం ఉండకూడదని దాని అర్థం!" అంటూ ఒకాయన వ్యాఖ్యానించాడు ప్రేమ్‌మని త్రేనుస్తూ.

ఇప్పటికి నాకు పూర్తిగా అర్థం అయింది పెళ్ళంటే ఏమిటో

రెండు అమాయికహృదయాలను కలిపి ఒకటిగా చేసేది పెళ్ళి. ! ముక్కుముఖమూ తెలియని రెండు మానవజీవితాలను కలిపి ఒకపంథాలో నడిపిస్తూ ఆనందాన్నిచ్చేది పెళ్లి. ! జీవితంలో రెండో పాదంలో ప్రవేశపెట్టేది పెళ్లి.. ! పెళ్లిని గురించి తల్చుకుంటుంటే నాకు ఏదోలా అనిపించింది ఇక ఒక్క నిముషం అక్కడ ఉండలేకపోయేను. భోజనా లయ్యాక నేను పట్టుకువచ్చిన కప్పు ప్లేటూ మా శేఖరానికి ప్రెజంటుచేసి 'వెడతా'నా అన్నాను.

వన్ను కనిపెట్టినట్లుగా నవ్వేడు. కొడ్డింకు చుట్టబెట్టి తిరుగు ప్రయాణం చేశాను.

* * *

పచ్చటి పైరుచేలల్లోంచి ఘల్లుఘల్లుమని చప్పుడు చేసుకుంటూ మైసూరు గిత్తలు పరుగులు పెడుతున్నాయి!

"ఎంత తప్పుచేశాను—నాన్న ఎంత చెప్పినావినకుండా పెళ్లి వసేమిరా వద్దన్నాను. నాన్న విసిగిపోయాడు. అపరాధం మన్నించాడా నాన్న! పెళ్లేమిటని వట్టి వట్టి వేదాంతాలలో పడి నాన్న మనసుని కష్టపెట్టాను. నాన్న ఇష్ట ప్రకారం చేస్తాను పెళ్ళాడుతానని నాన్నతో చెబుతాను...

నాన్న క్షమిస్తాడు ..

నా కళ్ళల్లో అప్రయత్నంగా నీళ్ళు తిరిగాయి .పశ్చాత్తాపం కన్నీరుగా ప్రవహించింది.

నా మనస్సు తేలికపడింది! ★





నారసింహ లేహ్యము

బంగారుతో చేరినది మేహము, నిస్త్రాణ, నిస్సత్తువ వగైరా హరించి బలము రక్తవృద్ధికల్గించును 20 తు. డబ్బీ రు 3-4-0 పోస్టేజి రు 1-1-0.

ఎ ఎ ఎ అండ్ కో, (ఆయుర్వేద సమాజం) పెరిదేపి (పోస్టు) — నెల్లూరుజిల్లా.

స్నెడెక్స్

గజ్జి, దురదలు, పుండ్లు మొ॥ చర్మవ్యాధులకు దివ్యౌషధము

శ్రీవత్స కెమికల్స్ & డ్రగ్స్ లిమిటెడ్, మద్రాసు-30.



పూవు మీ అదృష్టం చెప్పగలదు

నీ భవిష్యత్తులో ఏమి జరుగబోవునదిన్నీ, నీ సరియైన చర్యనుగురించిన్నీ నీవు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన నీకు యిష్టమగు ఒక పుష్పము పేరున్నూ, నీవు వ్రాయు తేదీ, వేళ వివరములున్నూ, నీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసి పంపుము.

జ్యోతిష శాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, నీవు కార్డు వ్రాసిన తేదిలగాయతు 12 మాసములలోను నీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవితమార్గము, ఏ వ్యవహారములో నీకు జయము కలుగునో, నీ ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు, మార్పులు, ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, విధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగు వానినిగురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1-4-0 లకు మాత్రము వి. పి. గా పంపగలము (వి. పి. చార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహము లేనయినా వున్నయెడల శాంతిచేయు విధానంకూడా తెలుపబడును వివరములు మా పూచీపైన పంపబడును. మేము పంపిన ఫోర్‌కాస్టు మీకు తృప్తిగా మండనియెడల పైకము వాపసు చేయబడును. ఒకసారి పరీక్షించిచూడుడు మీ అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

Pt. Devdutt Shastri, Raj Jyotishi (WP-13) Jullundur City.